# ఉడుపు


తమిళ మూలం: జయకాంతన్

అనువాదం : జిల్లేళ్ళ బాలాజీ


"నాకొక చీర కొనీవూ..." మేడమీద గదిలో... కలత నిద్రలో... పడకమీద పడుకుని... కాళ్ళమధ్య ఇరికించుకున్న తలగడతో పొర్లుతున్న గోపాలరావ్ చెవిలో ఎక్కణ్ణించో... చాలా సమీపం నుండి- ఓ యువతి గొంతు ధ్వనించింది.

"నా కొక చీర కొనీవూ..."

తలగడ సుఖంలో చెక్కిళ్ళను రాసుకుంటున్న గోపాలరావ్‌కు ఆ గొంతు కలలో ధ్వనిస్తున్నట్టుగా అనిపించింది.

'... చీర లేకుండా ఓ యువతి రూపం ఎలా ఉంటుంది?' అని అతడి మనసు ఊహించింది.

ఆ ఊహతోనే కళ్ళు తెరిచాడు.

కళ్ళు మండుతున్నాయి- ఆ మంట కిటికీ గుండా దూసుకొచ్చిన సూర్యుని వెలుగువల్లనా? లేక నిన్న రాత్రి కొత్తగా తీసుకొచ్చి తగిలించిన ఆ క్యాలెండర్... అదిగో గోడకు వ్రేలాడుతోందే, ఆ చిత్రం రేపుతున్న తాపమా?...


ఒంటిమీదున్న వెల్వెట్ టవల్ జారుతోంటే, ఎదుటివాళ్ల హృదయాన్ని కొల్లగొట్టేలా ముఖ భావాలను ప్రదర్శిస్తూ, చిలిపిగా కళ్ళు చికిలిస్తూ, వెర్రెక్కించే వాలకంతో వొంగి నిలబడున్న ఓ ఇంగ్లీష్ లేడీ నగ్నంగా ఉన్న ఫోటో అది!

-అది ఓ టాయ్‌లెట్ ప్రాడెక్ట్ కోసం తీసిన ప్రకటన చిత్రం.

...ఆ తెల్లదాని పృష్ఠభాగంలోని మృదువైన కండలు ఆపిల్‌పండు రంగులో- ఆకర్షిస్తూ...

...వెర్రెక్కిన గోపాలరావ్ చూపులు మిలమిల్లాడాయి కాళ్ళమధ్య

**అనువాదకథ**



ఉన్న తలగడను నలిపేస్తూ దుప్పటి ముసుగులో దొర్లాడు... ఒకరొకరుగా, అతడికి తెలిసిన... అతడి కళ్ళకు ఆనిన... ఆడవాళ్ళనంతా మనోఫలకంపైకి తెచ్చుకుని స్వాంతన పొందాడు.

సన్నని శరీరమూ, కోలముఖమూ, మంచి రంగూ ఉన్న సహ విద్యార్థిని మీనా...

రోజూ బస్టాండ్‌లో కలుస్తుంటుందే, ఆ జెండాకర్ర- ఆంగ్లో ఇండియన్ లేడీ...

...కింద ఇంటిలో ఇంటి యజమానురాలి మనవరాలు... పోయిన సంవత్సరమంతా, అక్కడికిక్కడికి పరుగెత్తుకు తిరుగుతూ, ఇప్పుడు పెద్దదైపోయినట్టుగా గదిలో నిర్బంధించారే సరళ...

సరళ...

ఆ అమ్మాయి గుర్తుకొచ్చాక, ఆ మధ్య ఓ రోజు...

ఔను; అది ఓ సుందర దృశ్యం...

గోపాలరావ్ అద్దెకుండే మేడ వెనుక భాగానున్న మెట్లకిందే ఉంటుంది స్నానాలగది.

మేడమీద నుండి, మనిషెత్తుకు పైగా ఉండే కిటికీ గుండా పెట్టెల దొంతర మీద నిలబడి చూస్తే కనిపిస్తుంది.

'...ఛీ! అందులో ఏం ఆనందం ఉంది?'

చూసాక ప్రతీసారీ అలాగే అనుకునేవాడు గోపాలరావ్.

ఆరోజు శుక్రవారం! ...గోపాలరావ్ పెట్టెల దొంతర మీద నిలబడి ఉన్నాడు.

నూనె, శీకాయపొడి, సోపు, పసుపు వగైరాలతో

సరళ స్నానాల గదిలోకి దూరింది.
కాసేపటికంతా. స్నానాల గదిలో ఉన్న దండెం మీదికి ఓణీ, జాకెట్టు, బాడీ, లంగా అన్నీ వచ్చి చేరాయి...
సరళ లేచి నిలబడింది... గోడపైకి ఆ అమ్మాయి చూపులు నలుదిశలా ప్రసరించాయి.
'ఎవరూ లేరు... ఎవరూ లేరు...'
గోపాలరావ్ ఉన్న కిటికీవద్ద. చీకటిగా ఉంటుంది. ముఖం కనిపించదు. అయినా, అతడు తన తలను కాస్త వెనక్కు తీసుకున్నాడు.
సరళ కొన్ని మాసాల క్రితమే పెద్ద మనిషైంది.
ఆడపిల్లకు ఏర్పడే అవయవాలు పరిపూర్ణత్వాన్ని సంత రించుకుంటున్నాయి. ఇంకా దోరపండే!
ఆ అమ్మాయి నూనె రాసుకోకుండా తనలో తాను మైమరచిపోయి నిలబడింది.
గోపాలరావ్ గడ్డంవద్ద ఏదో గుచ్చుకుంటే గోక్కున్నాడు.
గోపాలరావ్ ఆ దృశ్యాన్ని చూసి స్తంభించిపోయాడు.
అతడి ఆలోచనలను చెదరగొడుతూ ఆ గొంతు.
'నాకు ఒక చీర కొనివ్వూ...'
ఆ గొంతు గోపాలరావ్‌ను ప్రస్తుతంలోకి లాక్కొచ్చింది.
పడక మీద నుండి లేచాడు.
"మావయ్యా... మావయ్యా- స్నానం చేసేట్టుంటే



**'ఛ! అది బాగా లేదు. అది మనసెరిగిన నగ్నస్వరూపం కదా! ప్రాణం లేని చిత్రాలను చూసీ చూసీ విసుగెత్తిపోయింది. రహస్యంగా చూసీ చూసీ అసహ్యం వేస్తోంది. పరిపక్వతలేని చిన్నపిల్లతో మెల్లిగే... స్పృశించీ... తనను తానే మోసం చేసుకోవటంలో ఏమున్నది సుఖం?'**

చెయ్యమంటున్నారు. బాత్‌రూమ్ ఖాళీ" అని అరుస్తూ పరుగెత్తుకొచ్చింది కిందింటి పసిపిల్ల రాజ్యం.
రాజ్యం పన్నెండేళ్ళ పసిపిల్ల. టూత్‌బ్రష్ మీద పేస్ట్ పెట్టుకుని వెనుతిరిగాడు గోపాలరావ్.
అతణ్ణే చూస్తూ నిలబడింది రాజ్యం.
"ఏయ్... ఇలారా..."
"ఊహూం, రాను..." అని ఒంటిని ఊపుకుంటూ ద్వారబంధంవద్దే నిలబడింది రాజ్యం.
"ఇక్కడికొస్తే నీకొక చాక్లెట్ ఇస్తాను..."
"నాకేం వొద్దు! నేను వెళతాను... స్నానం చేసేవాళ్ళు చేయొచ్చు... బాత్‌రూమ్ ఖాళీ" అని అరుచుకుంటూ మేడమెట్లు దూకుతూ పరుగెత్తింది రాజ్యం.
సన్నని చిరునవ్వు అతడి పెదాలపై విచ్చుకుంది.
'ఈ కుట్టి రాజ్యానికి ఎంత ధైర్యం...?'
ఓరోజు మధ్యాహ్నం!... ఒక చాక్లెట్ కోసం- రాజ్యం మేజా మీద కూర్చుని రెండు కాళ్ళనూ వ్రేలాడేసుకుని ఆడిస్తూ, చేతిలో ఓ వారపత్రికతో, అతణ్ణి ఎందుకలా చూసింది...
"ఏంటే అలా చూస్తున్నావ్...?" అంటూ ఆ పిల్ల తొడమీద చెయ్యివేసి మెల్లగా అదిమాడు గోపాలరావ్.
దాన్ని అర్థం చేసుకోనట్టే రాజ్యం అతణ్ణి చూసి నవ్వింది.
ఈ సమయంలో అడిగింది దొరుకుతుందన్న ఆలోచనా? ...షెల్ఫ్‌లో ఉన్న చాక్లెట్ ప్యాకెట్ దృష్టిలో పడింది.
"నాకో చాక్లెట్ ఇవ్వండీ..."
ఆ పిల్ల కళ్ళు ఎందుకలా మెరుస్తున్నాయి.
"ఇస్తే ఏమిస్తావ్...?" అని ఆ పిల్ల ముఖానికి దగ్గరగా వంగాడు గోపాలరావ్.
"ఇస్తే ఆశగా ఉంటాను..."
"ఆశ అంటే?"
"ఆశ అంటే, మీరు చెప్పినట్టంతా వింటాను..."
"ఐతే, ఓ ముద్దియ్"
"అమ్మో... నేనివ్వను..."
"ఏం? నేను చెప్పినట్టు వింటానన్నావే..."
"ఔను... నేను ముద్దివ్వను... మీరిస్తే ఎవరితోనూ నేను చెప్పను" అని చేతుల్లో ముఖాన్ని మూసుకుంది.
"ఓర్నీ, నువ్వు భలే జాణవే... ఇవన్నీ ఎక్కడ నేర్చుకున్నావ్..." అంటూ ఆ పిల్లను తనకేసి లాక్కున్నాడు. అతడి చేతులు ఆ పిల్ల ఒంటిమీద ఎక్కడెక్కడో తడుముతున్నాయి.
"ఏంటి మావయ్యా... చక్కిలిగింతలు పెడుతున్నావ్?..." అంటూ ఒళ్ళుని దూరం జరిపింది.
"నీకన్నీ తెలుసా?..."
"ఓ! తెలుసే..." అని మెల్లగా చెప్పి కళ్ళను పెద్దవి చేసింది.
"ఎవరు చెప్పిచ్చారు?"
"చెబితే ఎవరితోనూ చెప్పరుగా?..."
"ఊహూం..."
"ప్రామిస్?" అని అతని చేతిని గిల్లింది.
"ప్రామిస్! ఎవరితోనూ చెప్పను!!"
"దగ్గరకు రండి... మీ చెవిలో చెబుతాను..."
అతడు ఆ పిల్లను దగ్గరకు తీసుకుంటూ వొంగాడు. ఆ పిల్ల చేతులు అతడిని ఎక్కడెక్కడో స్పృశిస్తూ చక్కిలిగింతలు పెట్టేలా అనిపించాయి.
అతడి చెవి దగ్గరకు ఆ పిల్ల వొంగింది.

WORLD No.1
జపానీ లింగవర్ధక యంత్రం
100% చికిత్స హామీ
కేవలం 500 రూపాయల్లో జపానీ లింగవర్ధక యంత్రం
Vaid Santosh Kr. Gupta, P.O. Katri Sarai, 805105 (Nawada)

"ఎవరు చెప్పించారో చెప్పనా?"
"ఊఁ, చెప్పూ..."
"అదీ అదీ... మా బావగారు లేరూ, బావగారు... ఆయనే..."
అతడు అదిరిపడ్డాడు. తనలాంటి మానసిక బలహీనులు చాలామందే ఉన్నారని అతడికి తెలిసింది.
...చివరికి రాజ్యానికి చేతినిండుగా చాక్లెట్లు ఇచ్చాడు.
"ఎవరితోనూ చెప్పకూడదు... తర్వాత నేనెప్పుడూ ఇక్కడికి రాను..." అని పెద్దమనిషిలా చెప్పేసి వెళ్ళిపోయింది రాజ్యం.
రాన్రానూ ఒక్కో సమయంలో రాజ్యాన్ని చూస్తుంటే అతడికి అసహ్యం కలుగుతోంది. అందుకు కారణం, ఆ పిల్ల మాటల్లోనూ, నడవడికలోనూ పెద్ద ఆరిందాలాగానూ, ఎదుగుదలలో మాత్రం చిన్నపిల్లలాగానే ఉండటం కాదు!
ఆ పిల్లను చూడగానే అతడికి ఒక విధమైన అసూయ కలుగుతోంది... అందుకు కారణం తనలాంటి వక్రబుద్ధి కలిగినవాళ్ళేనని అతడికి తెలియదూ?...
"ఛ ఇకమీదట ఈ పిల్లతో ఇలాగంతా ఆడుకోకూడదు' అని నిర్ణయించుకున్నాడు. అయినా- "మావయ్యా, చాక్లెట్" అని అతణ్ణి రాసుకుంటూ, అతడి అనుమతి లేకుండానే చక్కిలిగింతలు పెట్టి, అతణ్ణి ప్రేరేపించటంలో ఆ పిల్లే అతడికి కావలసి వస్తుందే!
"అయ్యా... నాకో చీర కొనీవూ..." అన్న గొంతు మళ్ళీ అతడి జ్ఞాపకాలను చెదరగొట్టింది.
చీర లేకుండా ఓ యువతి తన ఎదుట నిలబడితే?
అలా స్నానాల గదిలో రోజూ కనిపిస్తున్నదేగా.
'ఛ! అది బాగా లేదు. అది మనసెరిగిన నగ్నస్వరూపం కదా! ప్రాణం లేని చిత్రాలను చూసీ చూసీ విసుగెత్తిపోయింది. రహస్యంగా చూసీ చూసీ అసహ్యం వేస్తోంది. పరిపక్వతలేని చిన్నపిల్లతో మెలిగీ... స్పృశించీ... తనను తానే మోసం చేసుకోవటంలో ఏమున్నది సుఖం?'
కళ్ళెదుటే, ఒక పడుచుపిల్ల తనను తెలుసుకుని, ఆ యువతిని తాను చూస్తూ... ఆ తీరు...
'అది ఒక అద్భుతమైన దృశ్యం' అని నవ్వుకున్నాడు గోపాలరావ్.
'నాకో చీర కొనీవూ' అన్న గొంతు మళ్ళీ వినిపించింది.
గంట తొమ్మిదైంది.
కాలేజ్‌కు వెళ్ళే టైమైంది. గోపాలరావ్ సూట్‌కేస్ తెరిచి ఉతికిన



"నాకో చీర కొనీవూ..." ఆ మాటలు- తనకు కావల్సిన దగ్గరి వ్యక్తితో... ఎంతో ప్రేమగా... హక్కుతో అడుగుతున్నట్టుగా... ఒక్క నిమిషం అలాగే నిలబడిపొయ్యాడు. అతడి చేతులు తన నడుముకున్న ఆ కాటన్ పంచెను సరసరమంటూ విప్పదీసి లాగి ఆమె మీద కప్పాడు.

కాటన్ పంచె, లో డ్రాయర్, బనియన్- అన్నిటినీ తీసి స్టాండ్‌మీద పెట్టి స్నానానికెళ్ళాడు.
అతడెప్పుడూ రోజుకో అలంకార పురుషుడిలా సాక్షాత్కరిస్తాడు.

* * *

గంట తొమ్మిదిన్నర!
గంజి పెట్టిన పంచె గరగరమంటుంటే, సిల్క్ జుబ్బా గాల్లో రెపరెపలాడుతుంటే... కాలికి కొత్త స్లిప్పర్స్, చేతిలో పుస్తకాలతో, గదికి తాళం పెట్టి కిందికి దిగుతుండగా అతణ్ణి ఎన్ని కళ్ళు చూస్తున్నాయో?!... మేడమెట్లు దిగి వీధిలోకి దారి తీస్తుంటే అందరి ముఖాల్లోనూ ఓ ఎగతాళి నవ్వు!... మేడమెట్లకు కిందున్న ఆ గూడునే అందరూ వేడుక చూస్తూ నిలబడ్డారు.
ఎదురుగా ఉన్న అంగడివాడు, అంగడికి ఎదురుగా ఎండకోసం వేసున్న పరదాను పక్కకు తీసి పదేపదే చూస్తున్నాడు ఎందుకు?
వీధిలో వెళ్ళే ఆడవాళ్ళు అక్కడికి రాగానే గబగబ దాటి వెళుతున్నారు... అందరి దృష్టీ అటు తిరగడానికి గల కారణం?...
గోపాలరావ్ మేడమెట్లు దిగి వీధిలో నిలబడి చేతి గడియారంకేసి చూశాడు...
అతడి వెనక, మేడమెట్ల కింద ఉన్న గూడులాంటి ప్రదేశంలో ఒక యువతి నగ్నంగా... ఒంటిమీద నూలుపోగు కూడా లేకుండా, మోకాళ్ళు పెనవేసుకుని కూర్చొని ఉంది- ఆ పిచ్చిది... గోపాలరావ్‌ను చూసి లేచి నిలబడింది...
అతడి వెనక ఆమె లేచి నిలబడ్డం చూసి అందరూ అతణ్ణీ ఆమెనూ విస్మయంగా చూశారు.
బస్ రాకకోసం ఎదురుచూస్తూ నిలబడ్డ గోపాలరావ్ చప్పున వెనక్కు తిరిగాడు. కళ్ళు బైర్లు కమ్మేలా ఓ మెరుపు... అతడికి కళ్ళే కనిపించలేదు... కనురెప్పలు టపటపమనీ కొట్టుకుని మూసుకుపోయాయి. ముఖం వికారంగా మారిపోయింది. చెవులకు ఆమె మాటలు మాత్రం వినిపించాయి.
"నాకో చీర కొనీవూ..." ఆ మాటలు- తనకు కావల్సిన దగ్గరి వ్యక్తితో... ఎంతో ప్రేమగా... హక్కుతో అడుగుతున్నట్టుగా...
ఒక్క నిమిషం అలాగే నిలబడిపొయ్యాడు.
అతడి చేతులు తన నడుముకున్న ఆ కాటన్ పంచెను సరసరమంటూ విప్పదీసి లాగి ఆమెమీద కప్పాడు.
లో డ్రాయర్‌తో అతడు మేడమీదికి పరుగెత్తాడు.
"ఏయ్, మీరంతా మనుషులేనా?... ఛూ!... మానం లేదూ... మా అన్న- నాకు చీర కొనిచ్చాడు చూశావా? మా అన్న నాకు ఒక చీర కొనిచ్చాడే..." అని ఆ పిచ్చిది ఆ కాటన్ పంచెను చీరలా చుట్టుకుని ఆడుతూ పాడుతూ వీధిలో ఎగురుకుంటూ వెళ్ళిపోయింది. ఆ గొంతు గోపాలరావ్‌కూ వినిపించింది!
ఆమె ఆటను చూసి, అర్ధనగ్నంగా ఉన్న శరీరాన్ని చూసి... వీధిలోని వాళ్ళంతా మైమరచి చూస్తూ ఉండిపోయారు.
గోపాలరావ్‌కు- వీధిలోనివాళ్ళూ... ఈ ప్రపంచమంతా నగ్నంగా తిరుగుతున్నట్టూ, ఆ యువతి ఒక్కతే ఉడుపులు ధరించినట్టూ అనిపించడానికి కారణం ఏమిటి?
మరో పంచెను కట్టుకుని కిందికి దిగి వస్తున్నప్పుడు ఏ ఒక్కరి ముఖాన్నీ అతడు చూళ్ళేదు. అతణ్ణి మాత్రం అందరూ ఎందుకలా చూస్తున్నారు? అతడేం నగ్నంగానా ఉన్నాడు, అలా చూడటానికి?
ఒక్కో ఉడుపులోనూ ఓ నగ్న శరీరమే ఉందన్న విషయాన్ని అర్థం చేసుకుని మౌనంగా తలవంచుకొని ముందుకు నడిచాడు గోపాలరావ్.

